విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA
Telangana | సంపుటి: 1, సంచిక: 194 | volume: :1, Issue:194 | బుధవారం 11 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల : 3.00

# స్థిరమైన నాయకత్వం బలమైన ముందడుగు



**హైదరాబాద్:** స్థిరమైన పాలన, స్పష్టమైన దిశతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకున్న అభివృద్ధి పాలనకు ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని, అదే ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో స్పష్టమైన ఊపును అందిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, పట్టణాభివృద్ధి చర్యలు ప్రజల నిత్య జీవితాల్లో ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడిందని, అది ఎన్నికల ఫలితాల్లోనూ ప్రతిఫలించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయానికి సమన్వయంతో కూడిన నాయకత్వం, బూత్ స్థాయి క్రమశిక్షణ, క్షేత్రస్థాయిలో ఐక్యత అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ శ్రేణులంతా ఒకే లక్ష్యంతో, స్పష్టతతో పనిచేస్తే ఫలితం అనుకూలంగా ఉంటుందని సూచించారు. ప్రజలే కేంద్రంగా, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతుందని, పట్టణ ప్రాంతాల ప్రగతికి ఈ ఎన్నికలు కీలక మలుపు అవుతాయని సీఎం అభిప్రాయపడ్డారు. సంక్షేమం, ప్రజాపాలన, పారదర్శకతే కాంగ్రెస్ పాలనకు పునాది అని మరోసారి స్పష్టం చేశారు.

# నరవణే పుస్తకంపై వివాదం



**న్యూఢిల్లీ:** మాజీ ఆర్మీ చీఫ్ ఎం.ఎం. నరవణే రచించిన ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం రాజకీయంగా వివాదాస్పదంగా మారింది. ఈ పుస్తకంలోని కొన్ని అంశాలను ఇటీవల రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రస్తావించడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. దాంతో వారం రోజులుగా లోక్‌సభ కార్యకలాపాలు సజావుగా సాగడం లేదు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, ఈ అంశంపై నరవణే చేసిన ఓ ట్వీట్‌ను చదివి వినిపించారు. తాను రాసిన పుస్తకం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉందని, లింక్ ఓపెన్ చేస్తే విషయాలు తెలుస్తాయని నరవణే ట్వీట్‌లో పేర్కొన్నట్లు రాహుల్ వెల్లడించారు. ఈ పుస్తకాన్ని పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా ప్రచురించినట్లు సమాచారం ఉన్నప్పటికీ, సంస్థ మాత్రం ఇప్పటివరకు పుస్తకాన్ని విడుదల చేయలేదని తాజాగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ కీలక ప్రశ్నలు లేవనెత్తారు. నరవణే అబద్ధం చెబుతున్నారా? లేక పెంగ్విన్ సంస్థ అబద్ధం చెబుతోందా? అని ప్రశ్నించారు. ప్రింట్ లేదా డిజిటల్ ఫార్మాట్‌లో పుస్తకాన్ని విడుదల చేయలేదని పెంగ్విన్ స్పష్టం చేస్తుండగా, అమెజాన్‌లో పుస్తకం అందుబాటులో ఉందని తాను చెబుతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. అయితే పెంగ్విన్ కంటే నరవణే వ్యాఖ్యలనే నమ్ముతున్నానని, నరవణే అబద్ధం చెప్పరని భావిస్తున్నానని రాహుల్ తెలిపారు. ఈ విభేదాల మధ్య నిజం ఏంటన్నది ఇప్పటికీ నిర్ధారణ కాలేదని ఆయన వ్యాఖ్యానించారు.

# పంజాబ్‌లో 'రిమోట్ కంట్రోల్ హత్యలు'



**పంజాబ్:** పంజాబ్ రాష్ట్రంలో 'రిమోట్ కంట్రోల్ హత్యలు' భద్రతా వర్గాలకు పెను సవాల్‌గా మారాయి. విదేశాల్లో తలదాచుకుంటున్న గ్యాంగ్‌స్టర్లు, స్థానిక ముఠాల ద్వారా హత్యలు, బెదిరింపులు, వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ కి చెందిన నేత లక్కీ ఒబెరాయ్ హత్య వెనుక కూడా విదేశీ గ్యాంగ్‌స్టర్ల నెట్‌వర్క్ ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. గత కొన్నేళ్లుగా పంజాబ్‌లో గ్యాంగ్‌స్టర్ల ముఠాలు పేట్రేగిపోతున్నాయి. విదేశాల్లో ఉన్న ప్రధాన నేరగాళ్లు, స్థానికంగా యువకులను నియమించుకుని రాజకీయ హత్యలు, బెదిరింపులు, వసూళ్లకు పాల్పడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ ఈ గ్యాంగ్‌స్టర్ నెట్‌వర్క్‌ను ఖలిస్థాన్ అజెండాకు అనుకూలంగా మలుచుకుంటున్నట్లు సమాచారం. డ్రగ్స్ ద్వారా వచ్చిన డబ్బులో సుమారు 40 శాతం వాటాను తీసుకుని ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగిస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ గ్యాంగ్‌స్టర్-టెర్రర్ శాంతిభద్రతలు క్షీణించాయని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నెట్‌వర్క్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు. అమెరికా, కెనడా అధికారుల సహకారంతో విదేశాల్లోని సూత్రధారులను పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

# హక్కులను కాలరాసేందుకే నూతన కార్మిక చట్టాలు: దాస్యం వినయ్ భాస్కర్




**హనుమకొండ:** భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రంలో ఉద్యోగ, కార్మిక హక్కుల సాధనలో భాగంగా జాతీయ సార్వత్రిక సమ్మె సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన కార్మిక చట్టాలు కార్మికుల హక్కులను కాలరాసేందుకే రూపొందించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 11న వేయి స్తంభాల దేవాలయం నుంచి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సార్వత్రిక కార్మికుల సమ్మెలో అన్ని సంఘాలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాలుగు నూతన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి, 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. నూతన కార్మిక చట్టాల వల్ల కార్మికులు కనీస హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. పనికి తగిన వేతనం, సెలవులు, నిరసన తెలిపే హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని చెప్పారు. మేనేజ్మెంట్లు హైర్ అండ్ ఫైర్ విధానంలో ఉద్యోగులను తొలగించే అవకాశాలు పెరుగుతున్నాయని, భవిష్యత్తులో ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలు కూడా దూరమయ్యే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును కూడా కార్మికులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని సంఘాలు ఏకమై కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. రైతు ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని కార్మికులందరూ ఉద్యమించాలన్నారు. జాతీయ సార్వత్రిక సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలు కార్మిక సంఘాల నాయకులు, అధ్యక్షులు, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్‌పై సీఎం రేవంత్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ



**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్‌ను చెల్లించకుండా వారిని తీవ్ర మానసిక వేదనకు గురి చేయడం సరికాదని లేఖలో తీవ్రంగా తప్పుబట్టారు. పదవీ విరమణ చేసి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ బెనిఫిట్స్ బకాయిలు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత ప్రశాంతంగా జీవించాల్సిన ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో మానసిక ఒత్తిడికి గురి చేస్తోందని బండి సంజయ్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు 61 మంది రిటైర్డ్ ఉద్యోగులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది క్షమించరాని నేరమని, ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగ విరమణ చేసిన వెంటనే అన్ని బెనిఫిట్స్ చెల్లించి, సగౌరవంగా సన్మానించి పంపించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులు తమ జీవితాంతం ప్రభుత్వం కోసం పనిచేశారని, చివరి దశలో వారిని ఇలాంటి పరిస్థితులకు నెట్టడం అన్యాయమని అన్నారు. తక్షణమే రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలన్నీ చెల్లించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ నడిబొడ్డున దీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేస్తూ, రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ప్రకటించారు.

# 114 రఫేల్ యుద్ధ విమానాలకు రంగం సిద్ధం



**న్యూఢిల్లీ:** భారత వాయుసేన శక్తిని మరింత పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయానికి సిద్ధమవుతోంది. మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంఆర్ఎఫ్ఏ) కార్యక్రమంలో భాగంగా ఫ్రాన్స్‌కు చెందిన 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు ఈ వారంలోనే రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపే అవకాశం ఉందని సమాచారం. సుమారు రూ. 3.25 లక్షల కోట్ల విలువైన ఈ ఒప్పందం భారత రక్షణ రంగ చరిత్రలోనే అతిపెద్ద డీల్‌గా నిలవనుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భారత్ పర్యటనకు కొద్దిరోజుల ముందే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2024 డిసెంబర్‌లో చివరి రఫేల్ జెట్ వాయుసేనకు అందింది. వీటిని అంబాలాలోని 'గోల్డెన్ యారోస్' (నెం. 17 స్క్వాడ్రన్), బెంగాల్‌లోని హసిమారాలో ఉన్న 'ఫాల్కన్స్' (నెం. 101 స్క్వాడ్రన్)లలో మోహరించారు. వీటితో పాటు రూ. 63 వేల కోట్లతో 26 నేవల్ వేరియంట్ రఫేల్-వీ యుద్ధ విమానాల కొనుగోలుకు కూడా భారత్ ఇప్పటికే ఆర్డర్ ఇచ్చింది. గతేడాది మేలో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్', అలాగే లఢక్ సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో రఫేల్ యుద్ధ విమానాలు తమ సత్తా చాటిన సంగతి తెలిసిందే. 250 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే 'స్కాల్ప్' క్రూయిజ్ క్షిపణులు, మెటియోర్, హ్యామర్ వంటి శక్తిమంతమైన ఆయుధాలను మోయగల సామర్థ్యం రఫేల్‌కు ఉంది. ఈ భారీ ఒప్పందంతో భారత వాయుసేన సామర్థ్యం గణనీయంగా పెరిగి, దేశ భద్రత మరింత బలపడనుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందిలకు నెలకు సరిపడే సరుకులు




**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 10** సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది సిబ్బందితులకు నెలకు సరిపడే సరుకులు ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ రావు, ఉప సర్పంచ్ తలకట్ల రాములు, సెక్రటరీ సార్ కారాబార్ చింటూ, తదితరకు పాల్గొనడం జరిగినది. ఇలాగే మన కార్మికులందరికీ సర్పంచ్ మేడంని ఇలాగే సపోర్ట్ గా మన సిబ్బందికి ఎల్లప్పుడూ సహకరించాలని కోరడం జరిగినది.

## రైతులకు యూరియా ఓటీపీ నిబంధనలు ఎత్తివేయాలి దోసల చంద్రం




**గంభీరావుపేట మండలం మన వార్త ప్రతినిధి 10** గంభీరావుపేట మండలంలోని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యూరియాకు ఓటిపి నిబంధనలు ఎత్తివేయవలసిన బాధ్యత ఎంతైనా ఉంది రైతులు అయోమయానికి గురి అవుతున్నారు కావున కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గందరగోళానికి చేయవద్దని రాష్ట్రంలో లేని నిబంధనలు తెలంగాణ రాష్ట్రంలో ఓటీపీ నిబంధనలు పెట్టడం వల్ల చదువుకున్న వారికే ఈ యొక్క ఓటీపీ నిబంధనలు అర్థం కావడం లేదు చదువుకోని రైతులకు ఏ రకంగా అర్థమవుతుందని రైతులు అవసరం ఉన్నంత మట్టుకు తీసుకోవడం జరుగుతుంది కావున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఓటీపీ నిబంధనలు ఎత్తివేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందని మాల ఐక్యవేదిక సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసాల చంద్రం ప్రభుత్వాన్ని కోరారు

## గుడులలో దొంగతనం చేస్తున్న దొంగల అరెస్ట్...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలో గత కొన్ని రోజులుగా భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ శివారులలో గల పలు దేవాలయలలో దొంగతనం చేస్తూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న నిందితులను భువనగిరి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకోని రిమాండ్ నిమిత్తం కోర్టుకి పంపించడం జరిగింది. పై నిందితులు ఇద్దరు సిద్ధిపేట నుండి భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చి ప్రతి రోజు రాత్రి సమయంలో గ్రామ శివారులలోని పలు దేవాలయాలలో ఉన్న వెండి ప్లేట్లు , గ్లాసులు , చెంచాలు , శట గోపురాలు ఇత్తడి ప్లేట్లు , గంటలు , విగ్రహాలను దొంగి లించడం చేశారని , ఇప్పటి వరకు సుమారు 5 దేవాలయలలో దొంగతనం చేసి..దొరకకుండా తిరుగు తుండగా , రూరల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ సిబ్బంది సీసీ టీవీ చిత్రాలను పరిశీలిస్తూ , వారిపై నిఘా పెట్టడం జరిగిందని , తేది ఫిబ్రవరి 9 2026 న నిదితులిందరిని అదుపులోకి తీసుకోని , తదుపరి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించడం జరిగిందని భువనగిరి రూరల్ ఎస్ హెచ్ ఓ తెలిపారు.

## ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపించవచ్చు...



**భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10** ఈ నెల 11న జరగనున్న భువనగిరి , ఆలేరు , యాదగిరి గుట్ట , పోచంపల్లి , చౌటుప్పల్ , మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చే సమయంలో 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ హనుమంత రావు సూచించారు. అందుకు ఓటర్ కార్డు , ఆధార్ కార్డు , ఉపాధి హామీ జాబ్ కార్డు , ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్ , బ్యాంక్ పాస్ బుక్ , కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు , డ్రైవింగ్ లైసెన్స్ , పాన్ కార్డ్ , లేబర్ గుర్తింపు కార్డు , ఇండియన్ పాస్ పోర్ట్ , ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ , కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు , ఎంపీ , ఎమ్మెల్యే , ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు , దివ్యాంగుల గుర్తింపు కార్డు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి తమ తమ ఓటు వేయవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కుని , ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ కోరారు.

## తోటపల్లి పి హెచ్ సి డాక్టర్ కృష్ణ తేజ్ కి సమ్మె నోటీసు అందజేసిన

**ఆశా వర్కర్లు సిఐటియు నాయకులు...**

**బెజ్జంకి, ఫిబ్రవరి 10( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కృష్ణ తేజ కి సమ్మె నోటీసును ఆశ వర్కర్ లు, సీఐటీయూ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తూ ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ, ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఈ సమ్మెను విజయవంతం చేయాలని, రాష్ట్రంలో ఆశా వర్కర్లు అనేక సమస్యలకు గురవుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని తెలుపుతూ, ఈ యొక్క సమ్మెలో ఆశా వర్కర్లు వారి యొక్క డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ఆశ వర్కర్ యొక్క సమ్మె డిమాండ్లు..29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,ఆశా వర్కర్లను స్వచ్ఛంద సేవకులుగా కాకుండా రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించాలని,45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను అమలు చేయాలని, అలాగే స్కీమ్ కార్మికుల కోసం పే కమిషన్ కు నియమించాలని,ఆశా వర్కర్లకు రూ. 26,000/-లు స్థిర కనీస వేతనం చెల్లించాలని,పని గంటలను ఎనిమిది గంటలకు పరిమితం చేయాలని అలాగే పనిభారాన్ని తగ్గించాలని,ఆశా వర్కర్లకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయాలు కల్పించాలని,ఆశావర్కర్లకు (ఎన్ హెచ్ ఎం) ని శాశ్వత ఆరోగ్య కార్యక్రమం పథకంగా నిర్ణయించాలి. దేశవ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులు అమలులోకి తేవాలని,వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 20 రోజుల క్యాజువల్ సెలవులు,వేతనంతో కూడిన మెడికల్ సెలవులను ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ ప్రకటించే వరకు పదవీ విరమణ ఉండరాదని,సీనియర్టీ ప్రాతిపదికన ఆశా వర్కర్లను ఎ.ఎన్.ఎం పోస్టుల్లో పదోన్నతి కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సంఘు ఎల్లయ్య, ఆశా వర్కర్లు కుంట రమ,కొహెడ కమలాదేవి, పులి తృతీయవర్ణ, లక్ష్మి, శంకరమ్మ, శంకరమ్మ , హారిక తదితరులు పాల్గొన్నారు.



## అమెరికాకు మోకరిల్లి భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలి



**-సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా)రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ డిమాండ్...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 10**భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలను నిరసిస్తు సిరికొండలో ట్రంప్, మోడీల దిష్టిబొమ్మ దగ్ధం.అమెరికాకు మోకరిల్లి భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పంధాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా)రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ డిమాండ్.లి చేశారు. సిరికొండతెలంగాణ చౌరస్తాలో మంగళవారం నాడు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) లిభారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలను నిరసిస్తు సిరికొండలో ట్రంప్, మోడీల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు: అమెరికా తీవ్రమైన ఒత్తిళ్లకు లొంగి,దాసోహం అయినా మోడీ లోపాయికరంగా, గుట్టుచప్పుడు కాకుండా అమెరికా అధ్యక్షులు ట్రంప్ తో మన దేశ ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పందం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రపంచ పోలీస్ గా వ్యవహరిస్తున్న అమెరికా యుద్దానికి కాలు దువ్వుతు అన్ని దేశాలపై పెత్తనానికి పాల్పడుతు తన ఆర్థిక దోపిడీ తిర్చుకుంటుంది అన్నారు. తన యుద్ధ కాంక్షను నెరవేర్చుకోవడానికి, తన ఆయుధాలను అమ్ముకోవడానికి ట్రంప్ పూనుకుంటున్నారన్నారు. మౌనంగా ఉన్న మోడీ నిస్సిగ్గుగా ట్రంప్ కు బయపడి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టి అమెరికా అధ్యక్షులు ట్రంప్ తో మన దేశ ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పంధాలు చేసుకున్నాడు అన్నారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల దేశ ప్రయోజనాలు తాకట్టు పెట్టారు అన్నారు. చేసుకున్న వాణిజ్య ఒప్పంధాలను పార్లమెంట్ లో చెప్పకుండా దేశ ప్రజలకు తెలుపకుండ మోడీ దాయడంలో ఆంతర్యం ఏమిటో తెలుపలన్నారు. దేశ సర్వభౌమాధికారం, పెను ప్రమాదం అన్నారు. ఈ నూతన వాణిజ్య ఒప్పందం దేశ పురోగతికి గొడ్డలి పెట్టు అని, రైతాంగం, కార్మిక వర్గం, అశేష ప్రజానీకానికి తీవ్రమైన నష్టం అని ఆయన అన్నారు. అమెరికా ఉత్పత్తులకు జీరో టారిప్ అని చెప్పడం అంటే ఇక్కడ దేశావాలి ఉత్పతులు, చిరు వ్యాపారులకు నష్టం జరిగే ప్రమాదం ఉంది అన్నారు. ఇప్పటి కైనా ప్రధాని మోడి అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలను పుణం సమీక్షించుకోని, రద్దు చేసుకువాలి అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు ఆర్ రమేష్, జి కిషన్, డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, బి బాబన్న, ఎం లింబాద్రి, బి కిశోర్, మండల నాయకులు ఇ రమేష్, ఎస్ కిశోర్, జి బాల్ రెడ్డి, జి ఎర్రన్న, ఎస్ గంగమల్లు, జి బాబురావు, ఎల్ గోపి, జి రాజు, వి భూమగౌడ్,ఎస్ గంగారాం, బి సర్పంచ్,బి నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ ప్రియా నాయక్...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 10 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తాండ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ ప్రియా నాయక్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవళిక ఉపసర్పంచ్ మాట్లాడుతూ ఖాజాపూర్ తాండ పాఠశాల ప్రహరీ గోడ లేక పిల్లలకు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని రోడ్డు పక్కనే పాఠశాల ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు గ్రామస్థులను కూడా పిల్లలకు ఏ సమయంలో ఏ ఆపద జరుగుతుందని భయపడే వాళ్ళమని వారన్నారు 10 లక్షల రూపాయలు మంజూరు కావడంతో ప్రహరీ గోడ నిర్మాణానికి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రియా నాయక్, ఉప సర్పంచ్ నరేష్ నాయక్, ప్రధానోపాధ్యాయులు ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, పాలకవర్గ సభ్యులు సువాలి, ఇస్రా నాయక్, రాజు నాయక్, కనకదుర్గ, లాల్యా నాయక్, సంఘ్యా నాయక్, మోతిలాల్, స్వామి, శంకర్, తాండ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## కరపత్రం ఆవిష్కరించిన సిఐటియు - ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**తెలంగాణ కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు...**

**మన వార్తా ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 10 :**ఈనెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం అనే కరపత్రికను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి మంగళవారం గొల్లపల్లి వద్ద కార్మికులతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,విద్యుత్ సవరణ చట్టం 2025, జీ- రాం జీ చట్టం, విత్తన సవరణ బిల్లు,ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీలు సంయుక్తంగా నిర్ణయించినందున కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఫెడరేషన్లు అసోసియేషన్ల ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ కార్యక్రమ కరపత్రాన్ని ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో స్థానిక కార్మికులతో కలిసి ఆవిష్కరించుకోవడం జరిగిందని. ఈ సమ్మెకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని,సమ్మెకు ప్రజలు సహకరించాలని కోరారు.

## బీఆర్ఎస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు



**మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ వే...**

**మన వార్తా ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి:10** సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మీజ అద్దంకి దయాకర్ తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న కేకే. మున్సిపల్ ఎన్నికల ప్రచార సమయం ముగిసే సమయానికి మీడియా సమావేశం నిర్వహించారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. సర్వేలన్ని కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధమయ్యారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సంపూర్ణ మద్దతుతో సిరిసిల్ల లో మెజార్టీ మున్సిపల్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ దుర్గా మాత మూడవ వార్షికోత్సవ వేడుకలు



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 10 :**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ దుర్గా మాత మూడో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి, గ్రామ పురోహితులు రాచర్ల హనుమాన్ల శర్మ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత కు పత్యేక పూజ అభిషేక కార్యక్రమాలు మహిళల చే కుంకుమ పూజ కార్యక్రమాలు కన్నుల పండుగ గా జరిగాయి, అనంతరం పాల్గొన్న భక్తకోటికి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు, శ్రీ దుర్గా మాత ఆలయ కమిటీ వారు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ వారు సద్ది లక్ష్మారెడ్డి, నంది కిషన్, రావుల లింగారెడ్డి, రావుల మల్లారెడ్డి, ముత్యంరెడ్డి, దుంపేన రమేష్, మాద లక్ష్మీనారాయణ, బండారి బాల్రెడ్డి , మెగి నర్సయ్య, మెండే శ్రీనివాస్ యాదవ్, లు నిర్వహించారు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల రాజిరెడ్డి , శ్రీ లక్ష్మి కేశవ పెరుమండ్ల స్వామి ఆలయ కమీటి అధ్యక్షులు పారిపల్లి రాంరెడ్డి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు,

## ఆర్ బి ఐ బ్యాంకు నిబంధనల ప్రకారం పాటించాలి



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 10 :** ఆర్బిఐ బ్యాంకు నిబంధనల ప్రకారం పాటించాల్సిన నియమాలను బ్యాంకు సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు మంగళవారం జరిగింది,ఇట్టి సదస్సులో ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ ప్రజలకు ప్రమాద బీమా బ్యాంకింగ్ వారు కల్పించే పెన్షన్ విధానం E KYC మరియు తదితర అంశాల గురించి వివరించి చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి-శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ అధికారులు మరియు యూనియన్ బ్యాంక్ మేనేజర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2026...

**-వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్...**
**-ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన...**
**-కేవైసి-సురక్షిత బ్యాంకింగ్ తో బీబీనగర్‌లో వాక్‌థాన్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు , ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా కేవైసి-సురక్షిత బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగు అనే అంశంతో బీబీనగర్‌లో వాక్‌థాన్ కార్యక్రమం నిర్వహించ బడింది. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు , అదనపు కలెక్టర్ భాస్కరరావు , భువనగిరి ఆర్డీవో లతో కలిసి లేడ్ బ్యాంకు మేనేజర్ శివ రామకృష్ణ , ఫైనాన్షియల్ లిటరసీ సెంటర్ ఎఫ్ ఎల్ సి , ఆర్.బి.ఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు కేవైసి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఐ  ఏ జీ యం లక్ష్మీ శ్రావ్య , లీడ్ బ్యాంక్ మేనేజర్ కే.శివ రామ కృష్ణ , ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి జాకీరోద్దిన్ , డిఆర్డిఓ , ఎస్ఈఆర్పి , డీపీఎం వెంకటేశం , బీబీనగర్ ఏపీఎం మీనా , వివిధ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు , సియఫ్ఎల్ కౌన్సెలర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




# కొత్త చెరువులో గుర్రపు డెక్క తొలగింపు ప్రారంభం

**-కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి నిరంతర ఫాలోఅప్‌కు ఫలితం...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 10 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధి లోని కొత్త చెరువులో గత కొంత కాలంగా పేరుకుపోయిన గుర్రపు డెక్క (హైసింత్) తొలగింపు పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పనులు కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి నిరంతర కృషి, ఫాలోఅప్ ఫలితంగా ప్రారంభం కావడం విశేషం. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్‌తో పాటు డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్,డీఈ సత్యనారాయణ, ఏఈ సమీర్ (ఎస్‌డబ్ల్యూ మేనేజ్‌మెంట్), ఎస్ఎఫ్ఏలు రాజు, మహేందర్, సాజిద్, అఫ్జల్, పాటు పరిసర కాలనీల ప్రజలు హాజరయ్యారు. చెరువులో అధికంగా పెరిగిన గుర్రపు డెక్క వల్ల నీటి ప్రవాహం అడ్డుపడటంతో పాటు దోమల పెంపకం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గుర్రపు డెక్క తొలగింపు ద్వారా దోమల ఉధృతి తగ్గించడం, నీటి ప్రవాహాన్ని మెరుగుపరచడం,ప్రజారోగ్య సమస్యలను నివారించడం లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి,పనులు నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని, ఆలస్యం జరిగితే మరింత పర్యావరణ, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులకు గుర్రపు డెక్క తొలగింపు పనులను వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చెయ్యాలని అన్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యను పట్టుదలతో ముందుకు తీసుకెళ్లిన కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త చెరువు శుద్ధి చర్యలతో తమకు ఎంతో ఊరట కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు గణితమే ప్రధానం

**-సత్యశోధక్ విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 10**ఆధునిక పోటి ప్రపంచంలో విద్యార్థుల భవిష్యత్తుకు గణితమే ప్రధానమని,గణితంలో ప్రతిభా నైపుణ్యాలను మెరుగు పరుచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి సూచించారు. రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ విద్యార్థులను మంగళవారం తన కార్యాలయంలో అభినందించడమైనది. విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో టాపర్లుగా నిలిచిన సత్యశోధక్ పాఠశాలకు విద్యార్థులు బి. ప్రహర్ష, వి. సాధ్వి, కె. రుగ్వేద, బి. లక్ష్మి ప్రసన్న, యన్. కార్తీక, యస్. ఆధిత్య, జి. అద్వైత్ రెడ్డి లకు ప్రత్యేక జ్ఞాపికలను  అందించి, శాలువాలతో సత్కరించడమైనది. తదనంతరం మాట్లాడుతూ గణితం పై పట్టుదల, వేగవంతమైన లెక్కల నైపుణ్యం విద్యార్థుల మేధస్సు అభివృద్ధికి ఎంతో అవసరమని, అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ వంటి శిక్షణా విధానాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, సమస్యలను తక్షణమే పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ విద్యార్థుల అద్భుత విజయంపై  సుదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్య కృషిని అభినందించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి గారిని ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, విద్యార్థులు పాఠశాల తరపున సన్మానించి మొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడెమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, డి సి సి కార్యదర్శి పి.గంగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుడు రాజు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వానికి జీవం పోసిన మాడ్గి స్వాగతం

**జహీరాబాద్, ఫిబ్రవరి 10 (మన వార్త):** బౌద్ధ భిక్షువులను మజీద్ లోకి ఘనంగా ఆహ్వానించి, ప్రత్యేక ప్రార్థనలు జరిపించి పరమత సహనానికి చరిత్ర సృష్టించింది మాడ్గీ గ్రామం. కుల మతాల మధ్య, మనిషికి మనిషికి మధ్య అంటారని తనం అనే వివక్షతో ఇంకా కొట్టు మిట్టాడుతున్న ఈ కాలంలో, తాము పవిత్రంగా భావించే తమ మత ప్రార్థనా మందిరానికి, పర మత గురువులను గౌరవంగా, ప్రేమగా ఆహ్వానించి, మానవత్వం బతికే ఉందని చాటుకున్నదీ మాడ్గీ గ్రామం. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం జాతీయ రహదారి 65 మాడ్గీ గ్రామ కూడలి రోడ్డు పక్కన ఉన్న “మజీద్ ఎ అలీ“ మజీద్ లో సోమవారం సాయంత్రం జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమ సంఘటన అక్కడి ప్రజల గుండెలను కదిలించింది. ఒకింత ప్రేమతో భావోద్వేకానికి గురైన తీరు అక్కడి మనుషుల మధ్య గౌరవాన్ని పెంచింది. అసలు విషయానికి వస్తే...  అనంతరం భక్తి భావనతో గౌరవంగా ఆసీనులను కావించి, బంతోజి లను, ధమ్మ యాత్ర నిర్వాహకులను శాలువాలతో ఘనంగా సన్మానించి, “మజీద్ ఎ అలీ“ ముల్లా ద్వారా ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. తమ (ముస్లిం) మత ప్రార్థనా మందిరంలోకి, పరమత (బౌద్ధ) గురువులను సాదరంగా ఆహ్వానించి, గౌరవించిన తీరు అక్కడి మొత్తం ప్రజల గుండెలను కదిలించింది. ఇలాంటి మానవీయ విలువలు ప్రతి మనిషిలో మేలుకోవా లని, భారత దేశం ప్రపంచానికి మానవత్వ దిక్సూచి గా నిలవాలని కోరుకున్నారు. మాడ్గీ గ్రామంలో ధమ్మ యాత్రను మజీద్ లోకి స్వాగతించిన మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన తీరును బౌద్ధ గురువులు, ప్రజలు ఆహ్వానితులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



# అల్వాల్ డివిజన్‌లో 2.23 కోట్లతో బాక్స్ డ్రెయిన్, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 10 మన వార్త :**అల్వాల్ వెంకటాపురం డివిజన్ పరిధిలో ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న వరదలు, నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా కీలక అభివృద్ధి కార్యక్రమానికి నాంది పలికారు. వెంకటాపురం లాస్ట్ బస్ స్టాప్ సమీపంలో 2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులకు, అలాగే ఓల్డ్ వెంకటాపురం,మారుతి నగర్ కాలనీల్లో 23 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి,సబితా అనిల్ కిషోర్ గౌడ్ పాల్గొని అభివృద్ధి పనులకు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,వర్షా కాలంలో తరచుగా ఎదురయ్యే వరదలు, మురుగు నీటి నిల్వల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో బాక్స్ డ్రెయిన్, సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. డ్రెయిన్ నిర్మాణం పూర్తయితే పరిసర కాలనీల్లో నీరు నిలిచే సమస్య పూర్తిగా తొలగిపోతుందని, ప్రజలు నిశ్చింతగా నివసించగలుగుతారని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నిర్దిష్ట కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ డి.ఈ. ప్రశాంతి, ఎ.ఈ. అరుణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్పంచ్ గా ఓడినా హామీలు గెలిచాయి...



**శంకరపట్నం:జనవరి10(మనవార్త ప్రతినిధి)** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఓటమి చెందినప్పటికీ హామీని నెరవేర్చి ప్రజల నుండి ప్రశంసలు అందుకున్న సంఘటన శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో జరిగింది. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల మహేష్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ గా పోటీ చేశారు. గ్రామంలోని దళిత సామాజిక వర్గంలో ఆడపిల్ల పుడితే రూ. 5 వేలు. ఎవరైనా మరణిస్తే రూ. 10 వేలు ఇస్తానని ఎన్నికల్లో హామీ చేశారు. ఈ మేరకు గ్రామంలో దాసారపు తిరుపతి అనే వ్యక్తికి ఆడపిల్ల జన్మించడంతో ఆమె పేరిట రూ. 5 వేల రూపాయలను డిపాజిట్ చేశారు. ఇటీవల గ్రామానికి చెందిన కాసార్ల సమ్మయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబానికి రూ. 10 వేల రూపాయలను మంగళవారం కార్యకర్తలతో కలిసి అందించారు. స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు గాజుల మహేష్ వెనుకాడకపోవడంతో ఆయనను గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండు రాజేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేరెళ్ల సంతోష్,ఉపాధ్యక్షుడు కల్లూరి సంతోష్,వార్డ్ మెంబర్ చిట్ల శ్రీరాములు,సీనియర్ కార్యకర్తలు గాజుల శ్రీనివాస్,పెంట సాంబయ్య,తుమ్మ వెంకటపతి,రాయిని రమేష్,చీకట్ల శ్రీనివాస్,గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా రంగా పరిరక్షణ కార్మిక హక్కులకై జరిగే జాతీయ సమ్మె జయప్రదం చేయండి..



**మధుర ఫిబ్రవరి 10( మన వార్త ):**సీఐటీయూ జిల్లా నాయకులు రవాణా రంగ పరిరక్షణ కార్మిక హక్కుల సాధనకై ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు ఇతర కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా రవాణా రంగంలో ఆటో,ట్రాలీ, క్యాబ్ ,డీసీఎం లారీ,స్కూల్ బస్సు, అంబులెన్స్ ,ట్రాక్టర్స్, మెకానిక్స్,ఆపరేటర్స్ తదితరులు ఈనెల 12న జరుగుతున్నా జాతీయ సమ్మెలో జయప్రదం చేయాలని ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామం ఆటో యూనియన్ కు సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆటో,రవాణా కార్మికుల ఇచ్చిన హామీని అమలు చేయాలనీ రవాణా రంగంలో ఆటో కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి  రెండు సంవత్సరాలు అయిన ఇప్పటివరకు రవాణా రంగ కార్మికుల పట్ల వారి జీవన భృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన లేక ఆటో, రవాణా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో కార్మికులకు జీవన భృతి  చెల్లించినప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో జీవన భృతి ఎందుకు చెల్లించరని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. ఆటో కార్మికుల ప్రయాణం మొత్తం రోడ్డుమీదనే ఉండటంవల్ల వారి యొక్క జీవనం  ప్రశ్నార్థకంగా  మారిందని వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సమగ్ర చట్టం చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు గుది బండగ మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని బి ఎన్ ఎస్ సెక్షన్ 106)(2)&(3) ను ఉపసంహరించుకోవాలని  రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ ప్రమాద బీమా రూ. 10 లక్షలు ఇవ్వాలనీ ఈఎస్ఐ,పిఎఫ్ చట్టాలను సవరించి రోడ్డు రవాణా కార్మికులందరికీ వర్తించేలా చేయాలనీ ప్రభాకర్ ఈ సందర్భంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో షేక్ నాగుల్ మీరా, పండ్,నాగేశ్వరావు,తదితరులు పాల్గొన్నారు

# విధులకు హాజరుకండి లక్ష్యసాధనలో సహకరించండి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 10( మన వార్తా ప్రతినిధి )**సింగరేణి కొత్తగూడెం ఏరియాలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమములో పిబ్రవరి 12 న తలపెట్టిన ఒక రోజు దేశ వ్యాప్త సమ్మెకు సంబందించి నిర్వహించిన సమీక్షలో బాగంగా కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి  కాంట్రాక్ట్ ఉద్యోగులకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సమ్మెలో పాల్గొనవద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కొన్ని జాతీయ కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మె కు పిలుపునిస్తూ, అందులో భాగంగా మన సింగరేణిలో కూడా ఒకరోజు సమ్మెకు పిలుపినిచ్చిన నేపథ్యములో గమనించవలసిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు మాత్రమే సంబంధించినవి కావు, సింగరేణి యాజమాన్యం తీర్చగలనవి కూడా కావు.  సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు ఏమైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు. అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం లేదు. కాబట్టి ఆలోచించండి. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనకబడి ఉన్నాము. ఈ ఫిబ్రవరి, మార్చి నెలలు ఈ ఆర్థిక సంవత్సరం చివరి దశ నెలలు, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకొనుటకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అప్పుడే నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటామని అన్నారు. వర్షకాలంలో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ మైన్ లలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగిన  విషయం మీకు తెలిసిందే. ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి ఎంతో తోడ్పడుతుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి బొగ్గు అవసరం కాబట్టి మన ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో కృషి చేస్తూ ఒకరోజు సమ్మెలో పాల్గొనకుండా విధులకు హాజరు కావాలని తెలియజేసారు.

# బాబూమోహన్ చేతుల మీదుగా విజేత అవార్డు అందుకున్న తాడి సుభాష్



**గజ్వేల్ ఫిబ్రవరి 10 మన వార్త ప్రతినిధి** హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో ప్రముఖ నిర్మాణ సంస్థ బుస్స ఫ్యామిలీ ఫోకస్ మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో విజేత అవార్డ్స్ సినీ రంగంలో వివిధ రంగాల్లో రాణించిన వారికి అందజేశారు అందులో భాగంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపల్ తాడి సుభాష్ కు విజేత అవార్డ్ సినీనటుడు బాబూమోహన్ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా  తాడి సుభాష్ మాట్లాడుతూ విజేత అవార్డ్స్ లో నన్ను ఎంపిక చేసి నాకు అవార్డు అందజేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు,అనంతరం ప్రముఖ హాస్య నటుడు కాదంబరి ఫౌండేషన్ అధినేత కాదంబరి కిరణ్ తాడి సుభాష్ కు అభినందనలు తెలిపారు,అలాగే గజ్వేల్ లో తాడి సుభాష్ కు అభినందనలు తెలిపిన పలువురు ప్రముఖులు

## పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం: భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 10( మనవార్త ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలక్ష్మీదేవి పల్లి పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు తక్కువ పెట్టుబడితో అదనపు ఆదాయ సమకూరుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఎస్సీ కాలనీలో గ్రామీణ కుటుంబాల జీవనోపాధి స్థాయి మెరుగుదల లక్ష్యంగా నిర్వహించిన పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ అవసరాలకు సరిపడా ఆదాయం లభించడంతో పాటు పోషక విలువలు గల ఆహారం కూడా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. లబ్ధిదారులు కోళ్లను శ్రద్ధతో, సరైన సంరక్షణతో పెంచుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 50 యూనిట్లను గాను, 50 మంది మహిళా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 20 చొప్పున కోడి పిల్లలను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రతి లబ్ధిదారులకి 10 కిలోల కోళ్ల దాణా తో పాటు అవసరమైన ఫీడర్లు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పెరటి కోళ్ల పెంపకంలో పాటించాల్సిన ప్రాథమిక అంశాలు, కోళ్లకు అందించాల్సిన ఆహారం, నివాస ఏర్పాట్లు, వ్యాధుల నివారణ, టీకాల నిర్వహణ తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఎన్ఎంఆర్ఐ, హైదరాబాద్‌కు చెందిన సీనియర్ సైంటిస్ట్ డా. యోగేష్ దడేకర్ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని వివరించారు. ఐడీఓ గట్టుమల్ల డా. కపిల్ శర్మ పెరటి కోళ్ల పెంపకాన్ని దీర్ఘకాలిక జీవనోపాధిగా అభివృద్ధి చేసుకునే విధానాలపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రామవరం పశు వైద్యులు డాక్టర్ ఆనందరావు, సంబంధిత శాఖల అధికారులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామస్తులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

## సెంచరీతో కదం తొక్కిన గజ్వేల్ బాకీ హిశాంత్



**గజ్వేల్ ఫిబ్రవరి 10 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన బాకీ స్వామి కుమారుడు బాకీ హిషాంత్ సంగారెడ్డిలో జరుగుతున్న అండర్ 19 ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ లో ప్రతిభ చాటుతూ మెదక్ జిల్లా వర్సెస్ ఖమ్మం క్రికెట్ మ్యాచ్ లో 117 బాల్స్ లో 106 రన్ చేసి శభాష్ అనిపించుకున్నారు, అలాగే మెదక్ వర్సెస్ మహబూబ్ నగర్ తో జరిగిన మ్యాచ్ లో 64 రన్స్ చేసి ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా గజ్వేల్ క్రీడాకారులు మాట్లాడుతూ బాకీ హిషాంత్ క్రికెట్ లో రాణిస్తూ గజ్వేల్ పేరును నిలబెడుతూ క్రికెట్ టోర్నమెంట్ లో చక్కని ప్రతిభ కనబరుస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు, క్రికెట్ క్రీడాభిమానులు వారికి అభినందనలు తెలిపారు

## మాదక ద్రవ్య నిషేధం చెడు ప్రభావం అంశాలపై న్యాయవిజ్ఞాన సదస్సు...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , జిల్లా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ శాఖ, యాదాద్రి బార్ సోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్య నిషేధ చట్టాలు , చెడు ప్రభావం అంశాలపై న్యాయవిజ్ఞాన సదస్సును యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత హాజరై మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే తమ జీవితాలను శూన్యం చేసుకోవాల్సి వస్తుందని ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడ కూడదని వారి జీవితాన్ని అంధకారం చేసుకోరాదని మత్తుపదార్థాల నిషేధ చట్టం పగడ్బందీగా అమలు అవుతుందని , చట్టంలోని ప్రతి నేరం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని , సంఘంలో ఉండే ప్రతి ఒక్కరు మత్తు పానియాల నిషేధంలో బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ విష్ణుమూర్తి మాట్లాడుతూ తమ శాఖ జిల్లాలో మత్తు పదార్థాల నిషేధానికి తీవ్రమైన కృషి చేస్తుందని , అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నట్లు , మత్తు పదార్థాల వాడకం సంఘంలో చాప క్రింద నీరులాగ ఎక్కువ అవుతుందని, వాటి బారిన పడడానికి వ్యాపారులు అనేక రకాలుగా మభ్య పెడుతున్నారని , ఈ చట్టంలో ఎవరైనా నేరం చేసినట్లయితే వారికి బెయిల్ కూడా దొరకడం కష్టమని , తీవ్రమైన శిక్షలతోపాటు ఫైన్ కూడా అధిక మొత్తంలో ఉంటుందని న్యాయవాది సాయి శ్రీనివాస్ పి పి టి ద్వారా మాదకద్రవ్య నిషేధ చట్టం , శిక్షలు , వాటి అమలు అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థినీ , విద్యార్థుల చదువు , క్రమ శిక్షణపై విశేషంగా కృషి చేస్తున్నట్లు , విద్యార్థిని విద్యార్థులకు వారి సంస్కరణకు అనేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాదక ద్రవ్య నిషేధంపై ప్రతిజ్ఞను అందరితో న్యాయమూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాధాకృష్ణ , దీపిక , వేణుకుమార్ , కళాశాల ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి ఉపేందర్ , లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి బొల్లారం ఎస్సీ బస్తిలో



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 10 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని తుర్కపల్లి బొల్లారం ఎస్సీ బస్తిలో రోడ్డు, డ్రైనేజ్ అభివృద్ధి పనులను 133వ డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ ఎస్సీ బస్తిలో మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గతంలో ఈ బస్తిలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్వంత నిధులతో రోడ్లు, డ్రైనేజ్, వాటర్ లైన్లు, బోర్లు, సీసీ కెమెరాలు వంటి అనేక అభివృద్ధి పనులను చేపట్టారని గుర్తు చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతోందని అన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన రోడ్డు, డ్రైనేజ్ పనులు పూర్తయ్యాక వర్షాకాలంలో వచ్చే నీటి నిల్వ సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని, స్థానికులకు మరింత సౌకర్యవంతమైన జీవనం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజలు కూడా సహకరించి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు, ఎస్సీ బస్తి నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## సాధన ఆశ్రమంలో ఘనంగా రాగిడి లక్ష్మా రెడ్డి జన్మదిన వేడుకలు




**ఉప్పల్, ఫిబ్రవరి 10, మన వార్త** బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, పార్టీ నాయకులు నాచారం లోని సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, ఆశ్రమంలో ఉన్న మానసిక వికలాంగులకు ప్రత్యేకంగా మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఆశ్రమ నిర్వాహకులు ఈ సేవా కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రాగిడి లక్ష్మా రెడ్డి రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజలతో మమేకమై, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్న నాయకుడిగా రాగిడి లక్ష్మా రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రాగిడి లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని పార్టీ శ్రేణులు స్పష్టం చేశాయి. ఈ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ సామాజిక బాధ్యతను మరోసారి చాటినట్టయ్యాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో వంజరి సంతోష్ కుమార్, ఏర్ల కరుణాకర్ రెడ్డి, మమ్మద్ రిజ్వాన్, సాయిబాబా, సాయి కుమార్,చందు రెడ్డి, అశోక్, అమీర్, మోకు కరుణాకర్ రెడ్డి, సందీప్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## మోత్కులకుంట చెరువులో గుర్రపు డెక్క తొలగింపు ప్రారంభం



**–ప్రజల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దిశగా ముందడుగు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 10 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని 133వ డివిజన్ మచ్చ బొల్లారం ప్రాంతంలోని మోత్కులకుంట చెరువులో ఎన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న గుర్రపు డెక్క (జలకుమ్మరి) తొలగింపు పనులు నేడు అధికారికంగా ప్రారంభమయ్యాయి. స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ చొరవతో ఈ కీలక పనులకు ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్‌తో పాటు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు, మేనేజ్‌మెంట్ విభాగం డీఈ సత్యనారాయణ, సాయి రెడ్డి కాలనీ అధ్యక్షుడు దిలీప్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, రాము, పాల్గొన్నారు. పరిసర కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మోత్కులకుంట చెరువులో అధికంగా విస్తరించిన గుర్రపు డెక్క కారణంగా నీటి ప్రవాహం పూర్తిగా అడ్డంకులకు లోనవుతూ, దోమల పెరుగుదలతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో గుర్రపు డెక్క తొలగింపు అత్యంత అవసరమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, చెరువుల సంరక్షణ పట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గుర్రపు డెక్క తొలగింపు పనులను వేగంగా పూర్తి చేసి చెరువుకు మళ్లీ ప్రాణం పోసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైసింత్ తొలగింపుతో చెరువు పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య భద్రతకు ఇది దోహదపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, సమస్యపై స్పందించిన కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వర్ణగిరిలో రెండో రోజు బ్రహ్మోత్సవాల వేడుకలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో రెండవ రోజు బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వర్ణగిరి క్షేత్రాన్ని దగదగా మెరిసే విద్యుదీపాలతో అలంకరించారు. నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం రోజు అన్యోన్య దాంపత్యం కొరకు లక్ష్మీనారాయణ ఇష్టిహవనంను నిర్వహించారు. నేడు దేవాలయానికి అళ్వార్ తిరునగిరి ఎంబెరుమానర్ జీయర్ మఠం రంగా రామానుజ జీయర్ స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు వారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రధాన ఆలయంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వర్ణగిరి క్షేత్రంలో ఈరోజు ఉదయం సూర్యప్రభ వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడుని చూడడానికి భక్తులు వేల సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## ముస్తాబాద్ లో ఫైనాన్షియల్ లిటరసీ వీక్ అవగాహన కార్యక్రమం



**–సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి...**

**ముస్తాబాద్ మనవార్త జనవరి 10** ముస్తాబాద్ మండలంలోని శివకేశవ ఆలయాల ధర్మశాల ఆవరణలోఎస్‌బీఐ బ్యాంక్ పోతుగల్ శాఖ, ముస్తాబాద్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ బ్యాంకింగ్, బీమా పథకాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (రూ. 436), ప్రధానమంత్రి సురక్ష యోజన (రూ. 20), అటల్ పెన్షన్ యోజన, సమృద్ధి యోజన, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ వంటి పథకాల వివరాలను వివరించారు. అలాగే సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీని ఎవరికీ తెలియజేయకూడదని, డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మవద్దని, బ్లూ కలర్‌లో ఉండే ఏపీకే ఫైల్స్ యాప్‌లను ప్రెస్ చేయవద్దని, అనుమానాస్పద ఆన్‌లైన్ యాప్‌లను డౌన్లోడ్ చేయవద్దని హెచ్చరించారు. బ్యాంక్ ఖాతాదారుల గుర్తింపు, చిరునామా ధృవీకరణకు కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, ఒకసారి కేవైసీ పూర్తి చేస్తే ఇతర ఆర్థిక సంస్థల్లో పదేపదే చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. కేవైసీ అప్డేట్ పేరుతో వచ్చే నకిలీ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకులు ఎప్పుడూ ఫోన్ ద్వారా ఓటీపీ లేదా పాస్‌వర్డ్ అడగవని స్పష్టం చేశారు. అలాగే బ్యాంక్ ఖాతాను ఇతరులకు వినియోగించేందుకు ఇవ్వకూడదని, అక్రమ లావాదేవీలు జరిగితే ఖాతాదారుడే చట్టపరంగా బాధ్యుడవుతాడని, కఠినమైన శిక్షలు ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి, ఉపసర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, వార్డు సభ్యులు, పోతుగల్ ఎస్‌బీఐ శాఖ మేనేజర్ శ్రీకాంత్, ఆర్ఎం వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 50 ఏళ్ల మన భవిష్యత్తు కోసం కాంగ్రెస్ కు ఓటేద్దాం



**–తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్...**

**మధిర, ఫిబ్రవరి 10( మన వార్త)** సమాజాభివృద్ధి కోసం పాటుపడే కాంగ్రెస్ కూటమి అభ్యర్థులకు ఓటు వేస్తే ఆ ఓటు పూర్తిగా సద్వినియోగం అవుతుందన్నారు తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. హుస్సేన్ సాహెబ్. మంగళవారం తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ముఖ్య నాయకులు సమావేశం సయ్యద్ రషీదు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న షేక్ హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ,కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి జరుగుతుందని,ప్రభుత్వం ఇచ్చిన హామీలను జవాబుదారితనంతో అమలు చేస్తారన్నారు. మధిరను అద్భుత నగరంగా తీర్చిదిద్దేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని తెలిపారు. 50 ఏళ్లకు సరిపడా అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆ దిశగానే పనులు ప్రారంభమై శరవేగంగా నడుస్తున్నాయని తెలిపారు. 50 ఏళ్ల మనందరి భవిష్యత్తు కోసం కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపిద్దామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## ఏజెన్సీ ప్రాంతంలో మద్యం షాపులు నియంత్రించాలి

**–జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర...**

**వాజేడు పిబ్రవరి 10 మనవార్త** ఏజెన్సీ ప్రాంతాల్లో మద్యం షాపులను నియంత్రించాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర డిమాండ్ చేశారు.మంగళవారం రోజున వాజేడు



మండలం ఇప్పగూడెం గ్రామంలో జిఎస్పి ఆధ్వర్యంలో ఏజెన్సీ చట్టాలపై అవగాహన కల్పించడం కల్పించారు.అనంతరం సమావేశంలో జీఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన వాజేడు మండలంలో మద్యం షాపులు నియంత్రించాలని అన్నారు. మద్యం షాపుల వల్ల,యువత పూర్తిగా మద్యానికి బానిసలుగా మారుతూ,విద్యకు దూరమవుతూ వారి భవిష్యత్తుని అంధకారంలోకి వెళ్ళే పరిస్థితి ఏర్పడుతుందని మండిపడ్డారు.మద్యం షాపుల యజమాన్యం బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ,పట్టణం నుండి గిరిజన గ్రామాలకు అక్రమ రవాణా చేస్తూ,అధిక మొత్తంలో మద్యం గ్రామాలకు సరఫరా చేస్తూ చిన్నా,చితక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తూ,వైన్స్ యజమాన్యం అధిక వసూళ్లకు పాల్పడుతూ జేబులు నింపుకుంటున్నారని ఆయన మండిపడ్డారు.వెంటనే ఎస్టిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్,డిసి స్క్వాడ్ వెంటనే అనుమతులు లేని బెల్ట్ షాపులను నియంత్రించి అక్రమ రవాణా ఆపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు పద్దం సుధాకర్,ఆనంద్, వెంకన్న, నాని బాబు,గ్రామ యువత పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదిక సమర్పించాలి




**ములుగు పిబ్రవరి 10 మనవార్త** పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎన్. అధికారులను ఆదేశించారు.జూలై 2027లో నిర్వహించనున్న గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని గోదావరి నది పుష్కర ఘాట్లైన ముళ్ళకట్ట, రామన్నగూడెం, మంగపేట, వెంకటాపురం ప్రాంతాల్లో ఉన్న ఘాట్ల వివరాలు, అక్కడ చేపట్టవలసిన పనులపై సమగ్ర సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గోదావరి నదీ తీర ప్రాంతంలో పుష్కరాల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదికతో తదుపరి సమావేశంలో చర్చించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా ఫైర్ అధికారి, నీటిపారుదల శాఖ, వైద్య, పర్యాటక శాఖ,ఆర్డబ్ల్యూఎస్, డీపీఆర్ఓ, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడే మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న జరిగే పోలింగ్ ప్రక్రియని సజావుగా , ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం రోజు చౌటుప్పల్ , పోచంపల్లి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణి నిమిత్తం మెటీరియల్ పంపిణి ప్రక్రియను , భోజనం , ఏర్పాట్లను పరిశీలించి తగుసూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని , లైటింగ్ , త్రాగునీరు , లంచ్ , డిన్నర్ ఏర్పాట్లు బాగుండాలని , సిబ్బందిని , బ్యాలెట్ బాక్సులు , బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు చేర్చుట గాను ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని , బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా ఉన్నాయా లేవో సరిచూసుకోని సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.పకడ్బందీగా పోలింగ్ జరగాలి , దానికి అనుగుణంగా జిల్లాలోని 6 మున్సిపాలిటీలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. పోలింగ్ సిబ్బంది కూడా పోలింగ్ కేంద్రానికి సంబందించి అన్ని సామగ్రిని ఇక్కడే పరిశీలించి జాగ్రతగా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలి అన్నారు. రేపు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియని ప్రారంభించాలి. ఈ రోజు రాత్రి పోలింగ్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఓటర్ లు కూడా ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి , ఈ మున్సిపల్ క్ష ఎన్నికల్లో కూడా మన జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు చేయాలి అని అన్నారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ లో జరుగుతున్న పోలింగ్ తీరును నిశితంగా పరిశీలించాలని.. ఏమైనా సమస్య లు గమనిస్తే.. వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ , తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## టీ మాందాపూర్ లో ఈజీఎస్ గ్రామసభ...




**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 10 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం టి మాందాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ బి మరి రాని ఆధ్వర్యంలో మంగళవారం సామాజిక తనిఖీ గ్రామ సభను నిర్వహించారు గత సంవత్సర కాలంలో గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ బృందం సభ్యులు వివరించారు, నిధుల వినియోగం పనుల నిర్వహణ పై ఆడిట్ వివరాలను వెల్లడించారు, ఈజిఎస్ పనులపై ప్రజల అభిప్రాయాలను అడిగి నమోదు చేసుకున్నారు, టీ మాందాపూర్ తో పాటు మండలంలోని జంగార్రై చందంపేట వివిధ గ్రామాలలో ఈజీఎస్ గ్రామసభలు నిర్వహించి ఏడాది కాలంలో నిర్వహించే పనులపై ప్రజల అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో టి మాదాపూర్ సర్పంచ్ బిమరి రాణిగనేష్ జంగారాయి సర్పంచ్ గోపాల్ రెడ్డి, చందంపేట సర్పంచ్ ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు,

## అల్వాల్ కొత్త చెరువులో ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం



**–ఎఫ్టీఎల్ పరిధిలో 8 ఎకరాల అక్రమ నిర్మాణాల తొలగింపు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఫిబ్రవరి 10 మన వార్త :**అల్వాల్ పట్టణంలోని అల్వాల్ కొత్త చెరువుకు సంబంధించిన ఎఫ్టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలు, కార్యకలాపాలపై హైడ్రా అధికారులు కఠిన చర్యలకు దిగారు. చెరువు పరిధిలో సుమారు 8 ఎకరాల మేర అక్రమ ఆక్రమణలను హైడ్రా యంత్రాలతో తొలగించారు.చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ప్లాస్టిక్ కంప్రెసివ్ యూనిట్తో పాటు ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యకలాపాలు నిర్వహిస్తూ చెరువును తీవ్రంగా కలుషితం చేస్తున్నారని స్థానికులు హైడ్రా ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేశారు. అలాగే అక్కడ పనిచేసే కార్మికుల కోసం తాత్కాలిక షెడ్డులు ఏర్పాటు చేసి, ప్లాస్టిక్ వ్యర్థాలను నేరుగా చెరువులోకి వదులుతున్నారని పేర్కొన్నారు.ఇదే ప్రాంతంలో చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో టెంటు సామగ్రి వ్యాపారానికి సంబంధించిన నాలుగు షట్టర్లు అక్రమంగా ఏర్పాటు చేసినట్టు కూడా ఫిర్యాదుల్లో వెల్లడైంది. ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలనలు చేపట్టి, చెరువు ఆక్రమణలను నిర్ధారించారు.చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఎలాంటి కట్టడాలు, శాశ్వత లేదా తాత్కాలిక నిర్మాణాలు చేయరాదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ ఏర్పాటు చేసిన షెడ్డులు, నిర్మాణాలను హైడ్రా అధికారులు పూర్తిగా తొలగించారు.ఈ చర్యలతో చెరువు సహజ స్వరూపం పునరుద్ధరించడంతో పాటు, భవిష్యత్తులో వరదలు, పర్యావరణ కాలుష్యం, ప్రజారోగ్య సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చని అధికారులు తెలిపారు. స్థానికులు హైడ్రా చర్యలను స్వాగతిస్తూ, చెరువుల పరిరక్షణకు ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జైలు శిక్ష...



**–మద్యం సేవించి వాహనాలు నడపవద్దు....**

**సిద్దిపేట జిల్లా ఫిబ్రవరి 10, మన వార్త ప్రతినిధి**సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ఆరుగురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 06 ఆరుగురిలో నలుగురికి రూ. 40,000/- జరిమానా , ఒక వ్యక్తికి ఐదు (05) రోజులు మరొక వ్యక్తికి రెండు (02) రోజులు జైలు శిక్ష విధించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేని ఒక వ్యక్తికి రూ. 5,000/- జరిమాన.జైలు శిక్ష విధించిన వ్యక్తి వివరాలు. 1.మితలేష్ కుమార్, వయసు 32 సం,వృత్తి. లారీ డ్రైవర్, నివాసం బీహార్ రాష్ట్రం.ఐదు రోజులు జైలు. 2. గోసిక నారాయణ, వయసు 45 సం, వృతి.కూలీ,నివాసంకాళ్లకుంట కాలనీ, సిద్దిపేట పట్టణం. రెండు రోజులు జైలు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడంజరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమనిప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడంజరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వాళ్ల ని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.పదివేలరూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించివాహనాలునడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహనరావడంజరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/-రూపాయలజరిమానా విధించడంజరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడంజరుగుతుందన్నారు.

## గుర్తుతెలియని మహిళ అస్తికలు లభ్యం.....



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 10 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం చందాపూర్ గ్రామ శివారులో మనిషి అస్తికలు ఉన్నట్టు పోలీసులకు సమాచారం రావడంతో స్పందించిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు గుర్తుతెలియని మహిళ అస్థికలు లభ్యం అయినట్లు వారు సూచించారు గత సంవత్సరం ఆగస్టు నెలలో మనోహరాబాద్ మండలం పరికిబండ గ్రామానికి చెందిన కవిత అనే మహిళ తప్పిపోయినట్లు కేసు నమోదు కావడంతో ఆ మహిళ శవమే కావచ్చు అని పోలీసులు భావిస్తున్నట్లు తెలిపారు. నేర స్థలంలో మృతురాలికి చెందిన చీర, జాకెట్, ఒక పుస్తె, లభించినట్లు పోలీసులు తెలిపారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 10 ( మన వార్త ప్రతినిధి );**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో "ప్రతి అభివృద్ధి పనిలో గ్రామ ప్రజల సహకారం ఉంటేనే గ్రామం ఆదర్శంగా మారుతుంది" అని సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం తెలిపారు.అనంతారం గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభను మంగళవారం నిర్వహించి భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు,మౌలిక సదుపాయాల మెరుగుదలపై చర్చించారు.సర్పంచ్ మాట్లాడుతూ,రోడ్లు,తాగునీటి వసతి,విద్యుత్,ఉపాధి అవకాశాలు వంటి మౌలిక సదుపాయాలను ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తూ,గ్రామాన్ని ప్రణాళికాబద్ధంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం అని. 2025–2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘ నిధులతో అమలు చేయాల్సిన జీపీడీపీ (గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక) యాక్షన్ ప్లాన్ రూపకల్పనకు గ్రామ సభ ఏకగ్రీవంగా ఆమోదం ఇచ్చింది.వేసవి కాలంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం,గ్రామంలో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా శానిటేషన్ పనులు కట్టుదిట్టంగా నిర్వహించడం వంటి అంశాలను గుర్తించారు.రెండు సంవత్సరాల్లో చేపట్టాల్సిన సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ సభలో ఏకగ్రీవంగా ఆమోదించారు.గత తీర్మానాలను పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి ప్రజలకు చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,గ్రామ అధికారులు,గ్రామ ప్రజలు తదితరు పాల్గొన్నారు.

## లెక్క తెలిన భక్తుల కానుకలు



**తాడ్వాయి పిబ్రవరి 10 మనవార్త** మేడారం శ్రీ సమ్మక్క సారాలమ్మ 2026 జాతరలో హుండీలలో భక్తులు సమర్పించిన కానుకలను దేవాదయ శాఖ టిటిడి కల్యాణ మండలం హన్మకొండలో 6 రోజులుగా 05 పిబ్రవరి 2026 నుండి 10 పిబ్రవరి 2026 వరకు లెక్కించడం జరిగింది.ఐరన్ హుండీలు 780, క్లాత్ హుండీలు 45, రైస్ హుండీలు 03 మొత్తం 828 హుండీలను మేడారం సమ్మక్క సారాలమ్మ జాతర ఎక్సక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో దేవాదయ సిబ్బంది లెక్కించగా మొత్తం 12,64,67,051 రూపాయలు లెక్కల్లో తెలాయి.

## ముగిసిన రేణుక ఎల్లమ్మ 24వ వార్షికోత్సవ వేడుకలు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 10**సిరికొండ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక మాత ఎల్లమ్మ 24వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ శ్రీ రేణుక మాత ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించారు, అమ్మవారికి లగ్గం నాగేల్లి, కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు,అనంతరం అన్న సత్రంలో భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు రాజా గౌడ్, క్యాషియర్ రామా గౌడ్, సభ్యులు రాజా గణేష్ గౌడ్, రామస్వామి గౌడ్, సిహెచ్ పెద్ద రాజేందర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, చిన్న రాజేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్ తాల్లా రాజా గౌడ్, శివ గౌడ్, హన్మ గౌడ్, ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన..



**జమ్మికుంట, ఫిబ్రవరి 10( మన వార్త ప్రతినిధి ):**మున్సిపాలిటీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ డెరైక్టర్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకిడే సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హల్లను సైతం పరిశీలించారు. ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది కి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ప్రతి ఒక్కరు మెటీరియల్ ను చెక్ లిస్టు ప్రకారం క్షుణ్ణంగా చెక్ చేసుకుని పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని ఆదేశించారు. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో తప్పిదాలకు తావివద్దని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, తాసిల్దార్ వెంకట్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బెజ్జంకి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కి డాక్టరేట్



**బెజ్జంకి, ఫిబ్రవరి 10(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల అనుబంధ గ్రామమైన పాపయ్యపల్లి మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ మాలోతు సంగీత కి డాక్టరేట్ పట్టా సోమవారం అందుకున్నారు.ప్రిన్సిపాల్ మాలోత్ సంగీత కాకతీయ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగం పరిశోధక విద్యార్థిని( బెజ్జంకి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ) మా లోతు సంగీతకు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేశం సోమవారం డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ మాలోతు సంగీత ఏ స్టడీ ఆఫ్ అకాడమీ అచీవ్మెంట్ స్టూడెంట్స్ ఇన్ రిలేషన్స్ టూ సెల్ ఎప్పికసి, ఎమోషనల్ ఇంటలిజెన్స్ అండ్ అచీవ్మెంట్ మోటివేషన్ ఇన్ వరంగల్ డ్రిస్టిక్ట్ అనే అంశంపై విశ్రాంతి చార్యుడు ఎన్. రామనాథకిషన్ పర్యవేక్షణలో మాలోత్ సంగీత కి పరిశోధన పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ మోడల్ స్కూల్లో పిజిటి కెమిస్ట్రీ అధ్యాపకురాలిగా పనిచేస్తూ డాక్టరేట్ పట్టా పొందడం వల్ల మాలోతుకు సంగీత కి అభినందనలు తెలిపారు.

## కాఫీ మితంగా తాగితే ఉత్సాహం, మోతాదు మించితే ఇబ్బంది



**డెస్క్,** రోజువారీ జీవనంలో కాఫీ స్థానం కాఫీ నేటి జీవనశైలిలో చాలా మందికి రోజు మొదలయ్యే సంకేతంగా మారింది. ఉదయం నిద్ర మత్తు పోగొట్టేందుకు, పని మధ్యలో ఉత్సాహం తెచ్చేందుకు కాఫీని ఆశ్రయిస్తుంటారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా దక్షిణ భారతంలో ఫిల్టర్ కాఫీకి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, అది కేవలం పానీయం మాత్రమే కాకుండా ఒక అలవాటుగా మారిందని వారు పేర్కొంటున్నారు. మెదడు చురుకుదనం, శక్తి పెంపు కాఫీలో ఉండే క్యాఫీన్ మెదడును చురుకుగా ఉంచడంలో సహాయపడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఏకాగ్రత పెరగడం, అలసట తగ్గడం వంటి లాభాలు కాఫీ వల్ల లభిస్తాయని సూచిస్తున్నారు. కొంతమేర కాఫీ తాగడం వల్ల పని సామర్థ్యం మెరుగవుతుందని, ముఖ్యంగా చదువు లేదా మేధస్సు పనులు చేసే వారికి ఇది ఉపకరిస్తుందని నిపుణుల అభిప్రాయం. అధికంగా తాగితే వచ్చే సమస్యలు కాఫీ మేలు చేసినప్పటికీ, అతిగా తాగడం ఆరోగ్యానికి హానికరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ క్యాఫీన్ వల్ల గుండె దడ, నిద్రలేమి, ఆందోళన, ఎసిడిటీ వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో కాఫీ తాగడం వల్ల నిద్రపై ప్రతికూల ప్రభావం పడుతుందని సూచిస్తున్నారు. గర్భిణులు, రక్తపోటు సమస్యలు ఉన్నవారు కాఫీ విషయంలో మరింత జాగ్రత్త అవసరమని చెబుతున్నారు. ఎంత మోతాదు సరిపోతుంది? సాధారణంగా రోజుకు ఒకటి నుంచి రెండు కప్పుల కాఫీ సరిపోతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పాలు, చక్కెర ఎక్కువగా కలిపిన కాఫీ కంటే బ్లాక్ కాఫీ పరిమితంగా తాగడం కొంతమందికి మంచిదని చెబుతున్నారు. కాఫీని భోజనం చేసిన తర్వాత తాగితే ఎసిడిటీ సమస్యలు తగ్గుతాయని సూచిస్తూ, సరైన మోతాదులో కాఫీ తీసుకుంటే అది ఉత్సాహానికి తోడ్పడుతుందని, మోతాదు మించితే అదే ఆరోగ్యానికి అడ్డంకిగా మారుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## సపోటా పండు సహజ తీపితో శక్తినిచ్చే పోషకాహారం



**డెస్క్,** సపోటా పండు (చిక్కూ) తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా లభించే, పిల్లలు□పెద్దలు అందరికీ ఇష్టమైన పండు. సహజ తీపి రుచి, మృదువైన గుజ్జుతో ఈ పండు తినడానికి సులభంగా ఉండటంతో రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకుంటారని నిపుణులు చెబుతున్నారు. తక్కువ ఖర్చుతో మార్కెట్లో అందుబాటులో ఉండే ఈ పండు శరీరానికి తక్షణ శక్తిని అందించే గుణం కలిగి ఉందని వారు పేర్కొంటున్నారు.శక్తి, జీర్ణక్రియకు మేలు సపోటాలో సహజ చక్కెరలు ఉండటంతో అలసటగా ఉన్నప్పుడు శరీరానికి వెంటనే శక్తిని అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా ఇది సహాయపడుతుందని, ముఖ్యంగా మలబద్ధకం సమస్య ఉన్నవారికి సపోటా ఉపకరిస్తుందని సూచిస్తున్నారు. ఇందులో ఉండే ఫైబర్ పేగుల కదలికలను సక్రమంగా ఉంచడంలో సహాయపడుతుందని నిపుణుల అభిప్రాయం. విటమిన్లు, ఖనిజాలతో రోగనిరోధక శక్తి సపోటాలో విటమిన్□ఏ, విటమిన్□సి, పొటాషియం వంటి పోషకాలు ఉండటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో, శరీరాన్ని లోపలి నుంచి బలంగా ఉంచడంలో సహాయపడతాయని పేర్కొంటున్నారు. పిల్లల ఎదుగుదలకు, వృద్ధుల బలహీనత తగ్గించడంలో కూడా సపోటా పండు ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. పరిమితిలో తీసుకుంటేనే లాభం సపోటా పండు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, అతిగా తీసుకోవడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా తింటే కొందరిలో కడుపు భారంగా అనిపించడం, షుగర్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వంటి సమస్యలు రావచ్చని చెబుతున్నారు. బాగా పక్వమైన పండ్లను మాత్రమే తీసుకోవాలని, రోజుకు ఒకటి లేదా అవసరాన్ని బట్టి పరిమితంగా తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. సరైన మోతాదులో సపోటా పండును ఆహారంలో చేర్చుకుంటే సహజ తీపితో పాటు ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## చిలగడదుంపకు ప్రత్యేక స్థానం




**డెస్క్,** గ్రామీణ ఆహారంలో చిలగడదుంప ప్రత్యేకత ఉడుకపెట్టి తినే కందగడ్డగా ప్రసిద్ధి చెందిన చిలగడదుంప ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ సాయంత్రపు ఆహారంగా ఉండేదని పెద్దలు చెబుతున్నారు. చలికాలంలో ప్రత్యేకంగా ఇళ్లలో ఉడికించిన చిలగడదుంపలు తినడం ఒక అలవాటుగా ఉండేదని గుర్తుచేస్తున్నారు. సహజ తీపి రుచి, పొట్ట నిండిన భావన ఇవ్వడం వల్ల ఇది పేద□ధనిక తేడా లేకుండా అందరికీ ఇష్టమైన ఆహారంగా నిలిచిందని నిపుణులు చెబుతున్నారు.శక్తినిచ్చే కార్బోహైడ్రేట్ల నిల్వ చిలగడదుంపలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండటంతో శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పనులు ఎక్కువగా చేసే రైతులు, కూలీలు దీనిని శక్తివంతమైన ఆహారంగా తీసుకునేవారని పేర్కొంటున్నారు. ఉడికించిన రూపంలో తినడం వల్ల జీర్ణక్రియకు సులభంగా ఉండి, అలసట తగ్గించడంలో ఇది సహాయపడుతుందని నిపుణుల అభిప్రాయం. ఫైబర్, విటమిన్లతో జీర్ణక్రియకు మేలు చిలగడదుంపలో ఫైబర్ ఎక్కువగా ఉండటంతో జీర్ణక్రియ మెరుగుపడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. మలబద్ధకం సమస్య తగ్గడంలో ఇది సహాయపడుతుందని సూచిస్తున్నారు. అలాగే ఇందులో విటమిన్□ఏ, విటమిన్□సి ఉండటంతో కంటి చూపు, చర్మ ఆరోగ్యం, రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని చెబుతున్నారు. పిల్లలు, వృద్ధులకు కూడా ఇది తేలికగా జీర్ణమయ్యే పోషకాహారంగా ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. షుగర్ ఉన్నవారు పరిమితంగా చిలగడదుంప సహజంగా ఆరోగ్యకరమైనదైనా, ఇందులో సహజ చక్కెరలు ఉండటంతో షుగర్ ఉన్నవారు పరిమితంగా మాత్రమే తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉప్పు లేదా చక్కెర కలపకుండా నేరుగా ఉడికించి తినడం ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారు. రోజుకు ఒక చిన్న ముక్క లేదా అవసరానికి తగిన మోతాదు సరిపోతుందని పేర్కొంటున్నారు. సరైన పరిమితి, సరైన విధానంతో చిలగడదుంపను ఆహారంలో చేర్చుకుంటే ఇది సంప్రదాయ రుచితో పాటు శరీరానికి శక్తినిచ్చే మంచి ఆహారంగా నిలుస్తుందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## గోల్డ్, సిల్వర్ ధరలు పెరిగి వినియోగదారులకు షాక్



**హైదరాబాద్** బంగారం, వెండి ధరలు మరోసారి ఒక్కసారిగా పెరిగి వినియోగదారులకు షాక్ ఇచ్చాయి. ఇటీవల ఒక రోజు స్థిరంగా ఉన్న ధరలు మళ్లీ పెరుగుదల దిశగా వెళ్లడంతో కొనుగోలుదారులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా వెండి ధర ఒక్కరోజే భారీగా పెరగడం మార్కెట్లో చర్చనీయాంశంగా మారింది. అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధరలు పెరగడం దేశీయ మార్కెట్లపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు, డాలర్ విలువలో మార్పులు, మార్కెట్ ఒడిదుడుకులు వంటి కారణాలతో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకుంటుండటంతో డిమాండ్ పెరిగి ధరలు ఎగబాకుతున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 1310 పెరిగి రూ. 1,57,910కు చేరింది. అలాగే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 1200 పెరిగి రూ. 1,44,750గా నమోదైంది. వెండి ధర కూడా భారీగా పెరిగి ఒక్కరోజే కిలోకు రూ. 15,000 పెరిగి ప్రస్తుతం రూ. 3,00,000 వద్ద ట్రేడవుతోంది. మార్కెట్ పరిస్థితులను బట్టి రోజులో ఏ సమయంలోనైనా ధరల్లో మార్పులు ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలుదారులు స్థానిక మార్కెట్‌లో తాజా రేట్లు తెలుసుకుని కొనుగోలు చేయడం మంచిదని వ్యాపార వర్గాలు సూచిస్తున్నాయి.

## ట్యాక్స్ పేయర్లకు అలర్ట్ ఏప్రిల్ 1 నుంచి కొత్త రూల్స్




**న్యూఢిల్లీ** దేశంలోని ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులను తీసుకురానుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి కొత్త ట్యాక్స్ రూల్స్ అమలులోకి తీసుకురావాలని ఆదాయపు పన్ను శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ముసాయిదా నియమాలను విడుదల చేసి ప్రజాభిప్రాయాలను కోరుతోంది. పన్ను చెల్లింపు విధానాన్ని మరింత సులభతరం చేయడం, పారదర్శకత పెంచడం, టెక్నాలజీ ఆధారిత వ్యవస్థను బలోపేతం చేయడం ఈ మార్పుల ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. ఫిబ్రవరి 22, 2026 వరకు నిపుణులు, పన్ను సలహాదారులు, సాధారణ పన్ను చెల్లింపుదారుల నుంచి సూచనలు స్వీకరించనున్నారు. కొత్త నిబంధనల్లో భాగంగా ఐటీ రిటర్న్ ఫారమ్‌లను పూర్తిగా రీడిజైన్ చేశారు. వీటిని 'స్మార్ట్ ఫారమ్స్'గా రూపొందించారు. జీతాలు, బ్యాంక్ వడ్డీ ఆదాయం, పెట్టుబడులు, పన్ను మినహాయింపులు వంటి వివరాలు ఆటోమేటిక్‌గా ఫారమ్‌లలో కనిపించేలా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. దీంతో పన్ను చెల్లింపుదారులు పదేపదే ఒకే సమాచారాన్ని నమోదు చేయాల్సిన అవసరం తగ్గుతుంది. తప్పిదాలు తగ్గి, రిటర్న్ ఫైలింగ్ ప్రక్రియ వేగవంతం అవుతుందని అధికారులు చెబుతున్నారు. పన్ను చట్టాల్లో ఉండే క్లిష్టమైన సాంకేతిక పదాలను తగ్గించి, సాధారణ ప్రజలకు అర్థమయ్యేలా సరళమైన భాషను ఉపయోగించడం మరో ముఖ్యమైన మార్పు. గతంలో పన్ను నిబంధనల్లో స్పష్టత లేకపోవడం వల్ల వివాదాలు, నోటీసులు పెరిగేవి. కొత్త నియమాల్లో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం వల్ల అలాంటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగులు, చిన్న వ్యాపారవేత్తలకు ఇది పెద్ద ఊరటనివ్వనుందని భావిస్తున్నారు. ఇకపై పేపర్ ఫైలింగ్ కంటే పూర్తిగా ఎలక్ట్రానిక్ ఫైలింగ్‌కే ప్రాధాన్యం ఇవ్వనున్నారు. డిజిటల్ విధానాల ద్వారా పన్ను శాఖతో కమ్యూనికేషన్ సులభమవుతుందని, ప్రక్రియలు వేగంగా పూర్తవుతాయని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం విడుదలైనవి ముసాయిదా నియమాలే కావడంతో తుది నిర్ణయం తర్వాతే పూర్తి అమలు జరుగుతుంది. కొత్త వ్యవస్థ అమల్లోకి రానున్న నేపథ్యంలో పన్ను చెల్లింపుదారులు మార్పులపై ముందుగానే అవగాహన కలిగి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## రూ.49కే 25GB డేటా.. జియో అదిరిపోయే డేటా బూస్టర్ ప్లాన్




**ముంబై** ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం మరో ఆకర్షణీయమైన డేటా బూస్టర్ ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. తక్కువ ధరలో ఎక్కువ డేటా కావాలనుకునే యూజర్లను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త వోచర్‌ను రూపొందించింది. ప్రస్తుతం పెరుగుతున్న డేటా వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకొచ్చిన ఈ ప్లాన్ టెలికాం మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ డేటా బూస్టర్ ప్లాన్ ధర కేవలం రూ. 49 మాత్రమే. ఈ ప్లాన్ ద్వారా వినియోగదారులు 25+దీ హై-స్పీడ్ డేటాను పొందవచ్చు. అయితే ఈ ప్లాన్ గడువు కేవలం ఒక్కరోజు మాత్రమే ఉండటం గమనించాల్సిన విషయం. ఒకవేళ వినియోగదారు 25GB డేటా మొత్తాన్ని ఉపయోగించిన తర్వాత ఇంటర్నెట్ వేగం 64ఖఎజూంకి తగ్గుతుంది. అయినప్పటికీ తక్కువ సమయంలో ఎక్కువ డేటా అవసరమయ్యే వారికి ఇది మంచి ఆప్షన్‌గా భావిస్తున్నారు. ఈ వోచర్ పూర్తిగా డేటా అవసరాల కోసం మాత్రమే రూపొందించబడింది. ఇందులో కాలింగ్ లేదా ఎస్ఎంఎస్ వంటి అదనపు ప్రయోజనాలు ఉండవు. అలాగే ఈ డేటా ప్యాక్‌ను ఉపయోగించాలంటే వినియోగదారుడి మొబైల్ నంబర్‌పై ఇప్పటికే యాక్టివ్ బేస్ ప్లాన్ ఉండాలి. బేస్ ప్లాన్ లేకుండా ఈ వోచర్ పనిచేయదు. ప్రస్తుతం ఓటీటీ కంటెంట్ వీక్షణ, ఆన్‌లైన్ గేమింగ్, పెద్ద ఫైల్స్ డౌన్‌లోడ్, వీడియో కాల్స్ వంటి కారణాలతో డేటా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్లాన్ వినియోగదారులకు ఉపయోగపడే అవకాశముందని టెలికాం వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఒకరోజు ఎక్కువ డేటా అవసరమయ్యే సందర్భాల్లో  సినిమాలు చూడడం, లైవ్ స్ట్రీమింగ్ చేయడం లేదా ఆఫీస్ పనుల కోసం పెద్ద ఫైల్స్ డౌన్‌లోడ్ చేయడం వంటి సందర్భాల్లో ఈ ప్లాన్ మంచి ఎంపికగా నిలుస్తుందని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు కూడా లాభాల్లోనే ముగిశాయి. మంగళవారం జరిగిన ట్రేడింగ్‌లో ప్రముఖ కంపెనీల మూడో త్రైమాసిక (ఉ3) ఫలితాలు అంచనాలను మించడంతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, విదేశీ పెట్టుబడిదారుల కొనుగోళ్లు మార్కెట్‌కు బలంగా నిలిచాయి. దీంతో బీఎస్ఈ సెన్సెక్స్ 208 పాయింట్లు పెరిగి 84,065 వద్ద ముగియగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 67 పాయింట్లు లాభపడి 25,935 స్థాయికి చేరుకుంది. ట్రేడింగ్ సెషన్ మొత్తం కొనుగోళ్ల జోరు కొనసాగడం గమనార్హం. ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్లు మరింత మెరుగైన ప్రదర్శన కనబర్చాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.49 శాతం లాభపడగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.38 శాతం పెరిగింది. ముఖ్యంగా మైక్రోక్యాప్ షేర్లలో కొనుగోళ్లు పెరగడం చిన్న పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుతోందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. డిసెంబర్ త్రైమాసిక ఫలితాలు ఆశాజనకంగా రావడంతో నిఫ్టీ మైక్రోక్యాప్ 250 సూచీ సుమారు 1 శాతం పెరిగింది. దీర్ఘకాల పెట్టుబడిదారులు ఈ విభాగంపై మరింత దృష్టి సారిస్తున్నట్లు ట్రేడింగ్ ధోరణులు సూచిస్తున్నాయి. రంగాల వారీగా పరిశీలిస్తే ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ రంగాలను మినహాయించి మిగతా అన్ని రంగాలు లాభాల్లోనే ట్రేడ్ అయ్యాయి. నిఫ్టీ మీడియా సూచీ 2.40 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలవగా, ఆటో రంగం 1.37 శాతం లాభంతో మంచి ఊపును చూపింది. ఐటీ, ఎఫ్ఎంసీజీ, మెటల్ రంగాల్లో కూడా కొనుగోళ్లు కనిపించాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు (ఫీ××) కొనుగోళ్లు కొనసాగించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. ఇక కరెన్సీ మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి 0.23 శాతం బలపడి 90.52 వద్ద ముగిసింది. అయితే బ్యాంకింగ్ రంగంలో స్వల్ప ఒత్తిడి కనిపించడంతో నిఫ్టీ బ్యాంక్ సూచీ 60,626.40 వద్ద స్వల్ప నష్టంతో ముగిసింది. మొత్తంగా కంపెనీల ఫలితాలు, గ్లోబల్ సంకేతాలు అనుకూలంగా ఉండటంతో మార్కెట్‌లో సానుకూల ధోరణి కొనసాగుతున్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## రూ.2.5 కోట్లు చెల్లించాలి చెక్ బౌన్స్ కేసులో 'కొచ్చడైయాన్' నిర్మాతకు షాక్




**చెన్నై** సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా, ఆయన కుమార్తె సౌందర్య దర్శకత్వంలో తెరకెక్కిన 'కొచ్చడైయాన్' సినిమా నిర్మాత మురళీమనోహర్‌కు మద్రాసు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దాదాపు పదేళ్ల క్రితం నమోదైన చెక్ బౌన్స్ కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. బెంగళూరుకు చెందిన యాడ్ బ్యూరో అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు నెలరోజుల లోపు రూ. 2.5 కోట్లు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. నిర్ణీత గడువులోగా మొత్తాన్ని చెల్లించకపోతే ఆరు నెలల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. 2014లో భారీ అంచనాలతో రూపొందిన 'కొచ్చడైయాన్' సినిమా నిర్మాణ సమయంలో మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ డైరెక్టర్ మురళీమనోహర్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా యాడ్ బ్యూరో సంస్థ నుంచి రుణం తీసుకున్నారు. అప్పు తిరిగి చెల్లించే క్రమంలో సంస్థ ఎండీ అబిర్ చంద్ నహర్‌కు రూ. 5 కోట్ల విలువైన చెక్కును అందజేశారు. అయితే ఖాతాలో తగినంత నగదు లేకపోవడంతో ఆ చెక్ బౌన్స్ కావడంతో వివాదం చెలరేగింది. ఈ వ్యవహారంపై ట్రయల్ కోర్టు ముందుగా విచారణ జరిపి మురళీమనోహర్‌ను దోషిగా తేల్చి ఆరు నెలల జైలు శిక్ష విధించింది. ఆ తీర్పును సవాలు చేస్తూ ఆయన హైకోర్టును ఆశ్రయించగా, తాజాగా మద్రాసు హైకోర్టు కూడా దిగువ కోర్టు తీర్పును సమర్థించింది. జైలు శిక్ష నుంచి ఉపశమనం పొందాలంటే వెంటనే బకాయిలో సగభాగాన్ని చెల్లించాలని తుది ఆదేశాలు జారీ చేసింది.

## జోర్డాన్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్' యాక్షన్ షూట్ ప్రశాంత్ నీల్ గ్రాండ్ ప్లాన్




**హైదరాబాద్** టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్' సినిమాపై అభిమానుల్లో అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ జోర్డాన్‌లో కొనసాగుతోంది. అక్కడ ఎన్టీఆర్‌పై భారీ స్థాయిలో యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సినీ వర్గాల సమాచారం. ఈ యాక్షన్ ఎపిసోడ్ పూర్తయ్యిన అనంతరం ప్రత్యేక గీతాన్ని చిత్రీకరించేందుకు యూనిట్ సిద్ధమవుతోంది. ఆ పాటలో ఎన్టీఆర్ స్టెప్స్‌తో పాటు హీరోయిన్ రుక్మిణీ వసంత్ గ్లామర్ ప్రధాన ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ప్రశాంత్ నీల్ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సాంగ్‌ను కూడా గ్రాండ్ లెవల్‌లో తెరకెక్కించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని యూనిట్ చెబుతోంది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ చిత్రాల్లో ఒకటిగా నిలవాలనే లక్ష్యంతో ప్రశాంత్ నీల్ స్క్రిప్ట్ దశ నుంచే ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు సమాచారం. కథ, స్క్రీన్‌ప్లే, యాక్షన్ బ్లాక్స్ అన్నింటినీ ముందుగానే ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్రలో కనిపించనుండటం మరో విశేషం. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న 'డ్రాగన్' చిత్రాన్ని ఈ ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అభిమానులు మాత్రం ఈ సినిమాను ఎన్టీఆర్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని ఆశిస్తున్నారు.

## శ్రీలంకకు షాక్ వరల్డ్‌కప్ నుంచి హసరంగ ఔట్



**కొలంబో** స్వదేశంలో జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో ఆతిథ్య శ్రీలంక జట్టుకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. జట్టు కీలక ఆల్‌రౌండర్ వనిందు హసరంగ గాయం కారణంగా టోర్నీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. తొలి మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో జట్టుకు విజయాన్ని అందించిన హసరంగ దూరమవడం లంక జట్టుకు పెద్ద నష్టంగా మారింది. ఐర్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో హసరంగ మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే మ్యాచ్ సమయంలోనే ఎడమ కాలి కండరాల నొప్పితో ఇబ్బంది పడిన అతడు అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్నాడు. ఎంఆర్ఐ స్కాన్‌లో ఎడమ హ్యామ్‌స్ట్రింగ్‌లో తీవ్రమైన చీలిక ఉన్నట్టు తేలడంతో వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. దీంతో ఈ మెగా టోర్నీలో మిగతా మ్యాచ్‌లకు అతడు అందుబాటులో ఉండడు. ఇప్పటికే పేసర్ ఇషాన్ మలింగ గాయంతో జట్టుకు దూరమవ్వగా, ఇప్పుడు హసరంగ కూడా తప్పుకోవడం శ్రీలంక జట్టుకు మరో పెద్ద దెబ్బగా మారింది. ముఖ్యంగా మధ్య ఓవర్లలో వికెట్లు తీసే సామర్థ్యం, బ్యాటింగ్‌లో కీలక పరుగులు చేయగల నైపుణ్యం ఉండటం వల్ల అతడు జట్టుకు ప్రధాన బలం. అలాంటి ఆటగాడు లేకపోవడం జట్టు కాంబినేషన్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. హసరంగ స్థానంలో లెగ్ స్పిన్ ఆల్‌రౌండర్ దుషాన్ హేమంతను జట్టులోకి తీసుకునే అవకాశముందని సమాచారం. అయితే హసరంగ అనుభవాన్ని భర్తీ చేయడం కొత్త ఆటగాడికి సవాల్‌గా మారనుంది. ఇక తొలి మ్యాచ్‌లో శ్రీలంక ఐర్లాండ్‌పై 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. కుశాల్ పెరీరా (56 నాటౌట్), కమిందు మెండిస్ (44) రాణించగా, బౌలింగ్‌లో హసరంగ (3-25), థీక్షణ (3-23), పతిరణ (3-25) మూడేసి వికెట్లతో చెలరేగారు. తొలి విజయంతో జోరు చూపించిన లంక జట్టు ఇప్పుడు స్టార్ ఆల్‌రౌండర్ లేకుండా మిగతా మ్యాచ్‌లను ఆడాల్సి రావడం ఆసక్తికరంగా మారింది.

## ఓపెనర్ల దుమ్మురేపు యూఏఈపై న్యూజిలాండ్ ఘన విజయం



**చెన్నై** టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ జట్టు వరుస విజయాలతో జోరు కొనసాగిస్తోంది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో కివీస్ ఓపెనర్లు టిమ్ సీఫర్ట్, ఫిన్ అలెన్ అద్భుత బ్యాటింగ్‌తో చెలరేగి జట్టుకు పది వికెట్ల తేడాతో సునాయాస విజయాన్ని అందించారు. 174 పరుగుల లక్ష్యాన్ని ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా ఛేదించడం మ్యాచ్ హైలైట్‌గా నిలిచింది. భారత్‌తో జరిగిన సన్నాహక సిరీస్‌లో ఎదురైన పరాజయం తర్వాత మెగా టోర్నీలో న్యూజిలాండ్ పూర్తిగా భిన్నమైన ఆటతీరు ప్రదర్శిస్తోంది. తొలి మ్యాచ్‌లో అఫ్ఘానిస్థాన్‌పై విజయం సాధించిన కివీస్, ఇప్పుడు యూఏఈపై ఏకపక్షంగా ఆధిపత్యం చెలాయించింది. టిమ్ సీఫర్ట్ (89 నాటౌట్), ఫిన్ అలెన్ (84 నాటౌట్) మొదటి నుంచే దూకుడుగా ఆడుతూ యూఏఈ బౌలర్లను తీవ్ర ఒత్తిడికి గురిచేశారు. పవర్‌ప్లేలోనే వేగంగా పరుగులు రాబట్టిన ఈ జోడీ బౌండరీల వర్షం కురిపించింది. రోహిద్ ఖాన్ వేసిన ఓవర్లో సీఫర్ట్ వరుస బౌండరీలు బాదడంతో మ్యాచ్ పూర్తిగా కివీస్ వైపు తిరిగింది. అర్ధశతకాలు పూర్తి చేసిన తర్వాత కూడా ఇద్దరూ వేగం తగ్గించకుండా ఆడడంతో లక్ష్యం త్వరగా కరిగిపోయింది. చివరకు మరో 26 బంతులు మిగిలి ఉండగానే సీఫర్ట్ సిక్సర్‌తో విజయం ఖాయం చేశాడు. ఇంతకుముందు బ్యాటింగ్ చేసిన యూఏఈ జట్టు మాత్రం పోరాడే స్కోర్ నమోదు చేసింది. ఓపెనర్ ముహమ్మద్ వసీం (64 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్ ఆడగా, అలీషన్ షరాఫు (55) హాఫ్ సెంచరీతో రాణించాడు. వీరి భాగస్వామ్యంతో యూఏఈ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. చివరి ఓవర్లలో మ్యాట్ హెన్రీ కీలక వికెట్లు తీసి పరుగుల వేగాన్ని తగ్గించాడు. ఈ విజయంతో మిచెల్ శాంట్నర్ నాయకత్వంలోని న్యూజిలాండ్ జట్టు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి గ్రూప్ డీలో అగ్రస్థానానికి చేరుకుంది. ఓపెనర్ల ఫామ్ కొనసాగితే కివీస్ ఈ టోర్నీలో బలమైన పోటీదారుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com